ESHAGNA
ఛానల్‌కి సంబంధించిన Pvt Ltd ( Broadcasting ), MSME , Trademark , Food License (Fssai) , ISI License , RNI , Trust (12A-80G), రిజిస్ట్రేషన్ చేయబడును
RTMP సర్వర్ KEY, E పేపర్ వెబ్సైట్, న్యూస్ వెబ్సైట్ చేయబడును.

Registered No : APTEL/25/A1201

# గాయత్రి వార్తలు

జాతీయ తెలుగు దినపత్రిక

విలేకరులు కావలెను
గాయత్రి వార్తలు జాతీయ తెలుగు దినపత్రికలో ఆంధ్ర ప్రదేశ్ మరియు తెలంగాణ రాష్ట్రాలలోని అన్ని నియోజకవర్గ, మండల కేంద్రాలలో పనిచేయుటకు ఆసక్తి గల విలేకరులు కావలెను. అనుభవం ఉన్న వారికి ప్రాధాన్యత ఇవ్వబడును
యం. నాగేశ్వర రావు
ఎడిటర్ గాయత్రి వార్తలు
సెల్: 73860 45673

PUBLISHED FROM : DELHI - MAHARASHTRA - ANDHRA PRADESH - TELANGANA - KARNATAKA - TAMILANADU - GOA - LOCKNOW - EDITOR : M. NAGESWARARAO

ప్రచురణ : ఆంధ్రప్రదేశ్ గురువారం 09-10-2025 సంపుటి : 1 సంచిక :115 ఎడిటర్ : యం నాగేశ్వరరావు పేజీలు : 4 వెల రు : 2/-

## శక్తివంతమైన దేశంగా అయ్యాం: ట్రంప్

నవ్వుపోదురు నాకేంటి అంటూ డొనాల్డ్ ట్రంప్ పదేపదే భారత్, పాకిస్థాన్ కాల్పుల విరమణలో తనపాత్రపై గొప్పగా చెప్పుకుంటున్నారు.



నవ్వుపోదురు నాకేంటి అంటూ డొనాల్డ్ ట్రంప్ పదేపదే భారత్, పాకిస్థాన్ కాల్పుల విరమణలో తనపాత్రపై గొప్పగా చెప్పుకుంటున్నారు. తాజాగా భారత్-పాక్ యుద్ధాన్ని మిగతా 2లో

## రష్యాపై క్షిపణి దాడి .. ముగ్గురు మృతి

రష్యాలోని బెల్గోరోడ్ ప్రాంతంలోని గ్రామంపై క్షిపణి దాడి జరిగింది.



మాస్కో : రష్యాలోని బెల్గోరోడ్ ప్రాంతంలోని గ్రామంపై క్షిపణి దాడి జరిగింది. ఈ దాడిలో ముగ్గురు మరణించినట్లు స్థానిక గవర్నర్ ఒక ప్రకటనలో తెలిపారు.మరికొందరు శిథిలాల కింద చిక్కుకున్నారని అన్నారు. మిగతా 2లో

## రష్యా చమురు భారత ఆర్థిక వ్యవస్థకు ఎప్పుడూ ఆధారం కాదు

న్యూయార్క్‌లో జరిగిన ది ఎకనమిక్ క్లబ్‌లో మాట్లాడిన జెమీసన్ గ్రీర్

రష్యా-భారత్ మధ్య బలమైన సంబంధాలు ఉన్నాయన్న జెమీసన్ గ్రీర్

గతంలో ఎన్నడూ లేని విధంగా మాస్కో నుంచి భారత్ చమురు కొంటుందన్న గ్రీర్




రష్యా నుంచి కొనుగోలు చేసే చమురు భారత ఆర్థిక వ్యవస్థకు ఎప్పటికీ మూలస్తంభం కాబోదని అమెరికా వాణిజ్య ప్రతినిధి, అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ సలహాదారు జెమీసన్ గ్రీర్ అన్నారు. మిగతా 2లో

## రాష్ట్రాన్ని మద్యం మాఫియాగా తయారు చేసింది జగన్ కాదా



- తంబల్లపల్లి కల్తీ మద్యం అంశంపై అధికార టీడీపీ, ప్రతిపక్ష వైసీపీ నేతల మధ్య మాటల యుద్ధం
- ప్రభుత్వంపై తీవ్ర స్థాయి విమర్శలు చేసిన వైసీపీ నేత, మాజీ మంత్రి పేర్ని నాని
- నాని విమర్శలపై తీవ్రంగా స్పందించిన మంత్రి కొల్లు రవీంద్ర
- ఆంధ్రప్రదేశ్‌లోని తంబళ్లపల్లి కల్తీ మద్యం కేసుపై అధికార తెలుగుదేశం, ప్రతిపక్ష వైసీపీ నేతల మధ్య మాటల యుద్ధం కొనసాగుతోంది.
- ఈ అంశంపై వైసీపీ నేత, మాజీ మంత్రి పేర్ని నాని చేసిన విమర్శలకు మంత్రి కొల్లు రవీంద్ర తీవ్రంగా స్పందించారు. మిగతా 2లో

## మెడికల్ కాలేజీల ప్రైవేటీకరణపై

# ప్రజా ఉద్యమం

చంద్రబాబు సర్కారు కొత్త మెడికల్ కాలేజీలను ప్రైవేట్‌పరం చేయటాన్ని తీవ్రంగా వ్యతిరేకిస్తూ ప్రజా ఉద్యమానికి వైఎస్సార్‌సీపీ అధ్యక్షుడు, మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి పిలుపునిచ్చారు.

నర్సీపట్నం ప్రభుత్వ మెడికల్ కాలేజీని ఈ నెల 9న తాను సందర్శిస్తానని.. అదే రోజు నుంచే ఉద్యమ కార్యాచరణకు శ్రీకారం చుడుతున్నట్లు ప్రకటించారు.

మెడికల్ కాలేజీల ప్రైవేటీకరణపై ప్రజలకు పూర్తి అవగాహన కల్పించేందుకు ఈనెల 10వ తేదీన గ్రామ, వార్డు స్థాయిల్లో మొదలయ్యే రచ్చబండ కార్యక్రమం నవంబరు 22 వరకు కొనసాగుతుందని తెలిపారు.

ఈనెల 28న నియోజకవర్గ కేంద్రాల్లో, నవంబరు 12న జిల్లా కేంద్రాల్లో ర్యాలీలు నిర్వహిస్తామన్నారు.

మెడికల్ కాలేజీల ప్రైవేటీకరణను వ్యతిరేకిస్తూ రాష్ట్రవ్యాప్తంగా సేకరించే కోటి సంతకాల పత్రాలను నవంబరు 23న నియోజకవర్గాల నుంచి జిల్లా కేంద్రాలకు, నవంబరు 24న అక్కడి నుంచి విజయవాడకు తరలిస్తామన్నారు.

**కూటమి సర్కారు నిర్ణయాన్ని వ్యతిరేకిస్తూ కోటి సంతకాల సేకరణ**

**ఇప్పటికే అందుబాటులోకి వచ్చిన 7 కొత్త ప్రభుత్వ కాలేజీలు**

**వివిధ దశల్లో మిగిలిన 10 మెడికల్ కాలేజీలు**

**ఏటా రూ.1,000 కోట్లు ఖర్చు పెడితే చాలు అవి సిద్ధం**

**ఆ దిశలో ఆలోచించని చంద్రబాబు ప్రభుత్వం**

అమరావతి: చంద్రబాబు సర్కారు కొత్త మెడికల్ కాలేజీలను ప్రైవేట్‌పరం చేయటాన్ని తీవ్రంగా వ్యతిరేకిస్తూ ప్రజా ఉద్యమానికి వైఎస్సార్‌సీపీ అధ్యక్షుడు, మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి పిలుపునిచ్చారు. మిగతా 2లో

ఒక మెడికల్ కాలేజీ తీసుకొచ్చాం. ఒక మెడికల్ కాలేజీ రాకతో 8 అసెంబ్లీ సెగ్మెంట్ల పరిధిలో ప్రైవేటు దోపిడీ ఆగిపోతుంది.



## ప్రభుత్వంపై పోరాడతాం



- రైతుల పక్షాన పోరాడి యూరియా కష్టాలు తీర్చటానికి కృషి చేశామని వైసీపీ ఎంపీ వైవీ సుబ్బారెడ్డి అన్నారు.
- NTR జిల్లా వైసీపీ అధ్యక్షులు దేవినేని అవినాష్ అధ్యక్షతన జరిగిన జిల్లా పార్టీ విస్తృతస్థాయి సమావేశంలో ఆయన పాల్గొన్నారు.
- వైసీపీ కార్యకర్తలపై అక్రమ కేసులు పెట్టి వేధిస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు.

రైతుల పక్షాన పోరాడి యూరియా కష్టాలు తీర్చటానికి కృషి చేశామని వైసీపీ ఎంపీ వైవీ సుబ్బారెడ్డి అన్నారు. NTR జిల్లా వైసీపీ అధ్యక్షులు దేవినేని అవినాష్ మిగతా 2లో

## 'గిరిజన విద్యార్థులు చనిపోతే సీఎం చంద్రబాబు పట్టించుకోరా?'

**గిరిజన విద్యార్థుల మరణాలు.. ప్రభుత్వ హత్యలే.**

పార్వతీపురం మన్యం జిల్లాలోని కురుపాం గురుకుల బాలికల పాఠశాలకు చెందిన విద్యార్థులు పచ్చ కామెర్ల బారిన పడితే ముఖ్యమంత్రి చంద్రబాబు పట్టింకోరా? అని నిలదీశారు వైఎస్సార్‌సీపీ నేత సీదిరి అప్పలరాజు.

ఇందులో ఇద్దరు విద్యార్థినులు చనిపోయినా చంద్రబాబు గానీ, ఆయన నేతృత్వంలోని ప్రభుత్వం కానీ కనీసం పట్టించుకోలేదన్నారు.



పార్వతీపురం మన్యం జిల్లాలోని కురుపాం గురుకుల బాలికల పాఠశాలకు చెందిన విద్యార్థులు పచ్చ కామెర్ల బారిన పడితే ముఖ్యమంత్రి చంద్రబాబు పట్టింకోరా? మిగతా 2లో

## జగన్ హయాంలో కల్తీ మద్యంతో ప్రాణాలు తీశారు



ప్రజారోగ్యంపై మాట్లాడే నైతిక హక్కు జగన్‌కు లేదన్న అనిత

కేజీహెచ్‌లో చికిత్స పొందుతున్న గిరిజన విద్యార్థులకు పరామర్శ

విద్యార్థుల అస్వస్థతపై విచారణకు నిపుణుల కమిటీ వేశామని వెల్లడి

గత వైసీపీ ప్రభుత్వ హయాంలో కల్తీ మద్యం ఏరులై పారిందని, దాని కారణంగా మిగతా 2లో

## రాయవరం బాణసంచా కేంద్రం పేలుడు ఘటన కలచివేసింది

**కోనసీమ జిల్లా రాయవరంలో బాణసంచా కేంద్రంలో ఘోర అగ్నిప్రమాదం**

ఘటనపై తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేసిన సీఎం చంద్రబాబు

సహాయక చర్యలపై ఉన్నతాధికారులతో ఫోన్‌లో సమీక్ష

వెంటనే ఘటనా స్థలానికి వెళ్లాలని అధికారులకు ఆదేశం

క్షతగాత్రులకు మెరుగైన వైద్య సేవలు అందించాలని సూచన

బాధిత కుటుంబాలకు అండగా ఉంటామని ముఖ్యమంత్రి భరోసా



కోనసీమ జిల్లా రాయవరంలోని ఓ బాణసంచా తయారీ కేంద్రంలో జరిగిన ఘోర అగ్నిప్రమాదంపై ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి చంద్రబాబు మిగతా 2లో

## 'జూబ్లీహిల్స్' ఉప ఎన్నిక.. విజయశాంతి సంచలన ఆరోపణ!



- జూబ్లీహిల్స్ ఉపఎన్నికలో కాంగ్రెస్ పార్టీ గెలుపు ఖాయమని తేలడంతో బీఆర్ఎస్ పార్టీ అనైతిక అవగాహన కుదుర్చుకునేందుకు కుట్రలు చేస్తోందని కాంగ్రెస్ ఎమ్మెల్సీ విజయశాంతి ఆరోపించారు
- 'జూబ్లీహిల్స్ ఎన్నికలో బీజేపీ పోటీ చేస్తున్న కారణంగా మిత్ర ధర్మం కోసం ఈ ఎన్నికల్లో పోటీ నుంచి వైదొలగుతున్నట్లు తెలుగుదేశం పార్టీ ప్రకటించింది. మిగతా 2లో

## దేశంలో అసహనం అత్యున్నత

# స్థాయికి చేరుకుంది

ఒకే రోజు ముగ్గురు రైతులు ఆత్మహత్య.. దిగ్భ్రాంతి వ్యక్తం చేసిన కేటీఆర్

గత కొద్ది రోజులుగా తెలంగాణ రాష్ట్రంలో వివిధ కారణాల వల్ల రైతులు ఆత్మహత్యలు చేసుకుంటున్నారు.

నిత్యం ఏదో ఒక ప్రాంతంలో రైతులు ఆత్మహత్యలకు పాల్పడటం ఆందోళన కలిగిస్తుంది.

ఈ క్రమంలో ఒక్కరోజు తెలంగాణలో ముగ్గురు రైతులు ఆత్మహత్య చేసుకొని ప్రాణాలు విడిచారు.

ఈ విషాద సంఘటనలపై ఎక్స్ వేదికగా మాజీ మంత్రి, బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ స్పందిస్తూ.. దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు.

తెలంగాణలో ఒకేరోజు ముగ్గురు రైతులు ఆత్మహత్య చేసుకోవడం అత్యంత బాధాకరం.

రాజన్న సిరిసిల్ల జిల్లా వేములవాడ మండలం అచ్చన్నపేటలో మొగిలి లక్ష్మణ్(45), మహబూబాబాద్ జిల్లా కేసముద్రం మండలం నారాయణపురం పీక్లా తండా లో గూగులోత్ భాస్కర్(40), హన్మకొండ జిల్లా శాయంపేట మండల కేంద్రంలో నాలికె అనిల్(29) అనే ఈ ముగ్గురు రైతుల బలవన్మరణాలకు ముఖ్యమంత్రి రేవంతే పూర్తి బాధ్యుడు.

**మరణమృదంగం ప్రమాద ఘంటికలు మోగిస్తోంది."**

**రైతు వ్యతిరేక రేవంత్ సర్కారుకు బుద్ధి చెబుదాం**

గత కొద్ది రోజులుగా తెలంగాణ రాష్ట్రంలో వివిధ కారణాల వల్ల రైతులు ఆత్మహత్యలు చేసుకుంటున్నారు. నిత్యం ఏదో ఒక ప్రాంతంలో రైతులు ఆత్మహత్యలకు పాల్పడటం ఆందోళన కలిగిస్తుంది. ఈ క్రమంలో ఒక్కరోజు తెలంగాణలో మిగతా 2లో

సీఎం చేతకానితనంతో సృష్టించిన సాగునీటి సంక్షోభంతో బోర్లు వేసి బొక్క బోర్లా పడి ఒకరు ప్రాణాలు తీసుకున్నాడు. పెట్టుబడి సాయం లేక ఆర్థిక భారంతో అప్పుల పాలై ఇంకొకరు బలయ్యారు. భారీ వర్షాలతో నష్టపోయిన పంటకు పరిహారం అందక మరొక యువ రైతు కుటుంబాన్ని విషాదంలో ముంచి తనువు చాలించాడు.



## రేవంత్ మీ పరువు కాపాడుకోండి



- రాష్ట్ర వ్యాప్తంగా ఇంటర్ గెస్ట్ లెక్చరర్ల కు గత 9 నెలలుగా వేతనాలు చెల్లించకపోవడం పట్ల మాజీ మంత్రి హరీశ్‌రావు ప్రభుత్వం ఫైర్ అయ్యారు.
- సాక్షాత్తు సీఎం రేవంత్ రెడ్డి సొంత జిల్లా వికారాబాద్‌తో సహా రాష్ట్ర వ్యాప్తంగా ఇంటర్ గెస్ట్ లెక్చరర్లకు వేతనాలు చెల్లించలేదని ఆరోపించారు. మిగతా 2లో

## శక్తివంతమైన దేశంగా అయ్యాం: ట్రంప్

తానే ఆపినట్లు మరోసారి వ్యాఖ్యలు చేశారు.అది కూడా వాణిజ్య ఒప్పందంతో ముగించినట్లు పేర్కొన్నారు. భారత్, పాకిస్థాన్ కాల్పుల విరమణలో ఎవరి జోక్యం లేదంటూ విదేశాంగ మంత్రిత్వశాఖ పేర్కొన్నప్పటికీ ట్రంప్ మాత్రం తనదే అంటూ వ్యాఖ్యానిస్తున్నారు.'మేం మళ్లీ ధనిక, శక్తివంతమైన దేశంగా అయ్యాం. నేను ఏడు యుద్ధాలను ముగించా. అందులో కనీసం సగం నా వాణిజ్య సామర్థ్యం, టారిఫ్‌ల శక్తితో సాధ్యమైంది. టారిఫ్‌లే లేకపోతే, కనీసం ఆ ఏడు యుద్ధాల్లో నలుగైనా ఇంకా కొనసాగేవి. భారత్, పాకిస్థాన్ నే చూసే అర్థమవుతుంది. ఇరుదేశాలు యుద్ధానికి సిద్ధంగా ఉన్నాయి. ఏడు విమానాలు కూలిపోయాయి. నేను ఏమని అన్నానో చెప్పదలుచుకోను. కానీ నా మాటలు చాలా ప్రభావవంతంగా పనిచేశాయి. మేం వందల బిలియన్ల డాలర్లను సంపాదించడమే కాకుండా, టారిఫ్‌ల వల్ల ప్రపంచానికి శాంతి తీసుకువచ్చాం' అని ట్రంప్ పేర్కొన్నారు. అంతకుముందు ఏడు యుద్ధాలను ముగించినందుకు తనకు నోబెల్ బహుమతి ఇవ్వాలని డొనాల్డ్ ట్రంప్ పునరుద్ఘాటించారు. 'మేం శాంతి ఒప్పందాలు రూపొందిస్తున్నాం. యుద్ధాలను ఆపుతున్నాం. భారత్-పాకిస్థాన్, థాయిలాండ్-కాంబోడియా మధ్య యుద్ధాలను మేమే ఆపాం. భారత్, పాకిస్థాన్ వాణిజ్య ద్వారానే యుద్ధాన్ని ఆపా. ఇరువురి నాయకుల పట్ల నాకు గౌరవం ఉంది. కానీ మేం ఆపిన అన్ని యుద్ధాలను చూసినప్పుడు అది స్పష్టమవుతుంది.అయితే ట్రంప్ వాదనను భారత్? ఎప్పుడో తోసిపుచ్చింది. ఇరుదేశాల మధ్య జరిగిన కాల్పుల విరమణ ఒప్పందంలో మూడో పక్షం ప్రమేయం లేదని తేల్చిచెప్పింది. ఇరుదేశాలకు చెందిన సైన్యాల డైరెక్టర్? జనరల్స్ ఆఫ్ మిలిటరీ ఆపరేషన్స్? మధ్య ప్రత్యక్ష చర్చల తర్వాత, పాకిస్థాన్?తో కాల్పుల విరమణ ఒప్పందం కుదిరందని స్పష్టం చేసింది. అయినప్పటికీ ట్రంప్ తీరు మారడం లేదు. మరోవైపు ఇన్నాళ్లు సైలెంట్‌గా ఉన్న పాక్ ఇటీవలే కొత్త రాగం అందుకుంది. ఇరుదేశాల మధ్య ఘర్షణలు ఆగడానికి ట్రంప్ కృషి చేశారని ప్రకటించింది

## రష్యాపై క్షిపణి దాడి .. ముగ్గురు మృతి

"ఉక్రెయిన్ సరిహద్దులోని షెబికిన్స్కి జిల్లాలోని మాస్లోవా ప్రిస్టన్ గ్రామం క్షిపణి దాడికి గురైంది. ప్రాథమిక సమాచారం ప్రకారం.. ముగ్గురు వ్యక్తులు మరణించగా, ఒకరు గాయపడ్డారు. శిథిలాల కింద చిక్కుకున్న వారి కోసం సహాయక చర్యలు చేపడుతున్నారు" అని గవర్నర్ వ్యాచెస్లావ్ గాడ్కోవ్ టెలిగ్రామ్‌లో తెలిపారు. ఈ దాడికి సంబంధించి మరింత సమాచారం తెలియాల్సి వుంది.

## రష్యా చమురు భారత ఆర్థిక వ్యవస్థకు ఎప్పుడూ ఆధారం కాదు

న్యూయార్క్‌లో జరిగిన ది ఎకనమిక్ క్లబ్‌లో ఆయన మాట్లాడుతూ, రష్యా-భారత్ మధ్య బలమైన సంబంధాలు ఉన్నప్పటికీ, గతంలో ఎన్నడూ లేని విధంగా మాస్కో నుంచి పెద్ద ఎత్తున చమురు కొనుగోలు చేస్తోందని తెలిపారు.రష్యా రాయితీ ధరకు చమురును విక్రయిస్తుండటంతో గత రెండు, మూడు సంవత్సరాలుగా భారత్ అధికంగా కొనుగోలు చేస్తోందని ఆయన అన్నారు. అయితే, ఢిల్లీ ఈ చమురును కేవలం దేశీయ అవసరాల కోసం మాత్రమే కాకుండా, శుద్ధి చేసి ఇతర దేశాలకు విక్రయిస్తోందని పేర్కొన్నారు. రష్యా చమురు కొనుగోళ్లు ఒక్కటే భారత్‌కు బలమైన ఆర్థిక ఆధారమని భావించలేమని, అందుకే ఇతర దేశాల నుంచి కూడా కొనుగోలు చేయాలని సూచిస్తున్నామని తెలిపారు.తమ ఉద్దేశాన్ని భారత్ అర్థం చేసుకోవాలని జెమీసన్ గ్రీర్ అన్నారు. ఈ విషయంలో భారత్ వైవిధ్యభరితమైన చర్యలు ప్రారంభించిందని ఆయన వ్యాఖ్యానించారు. భారత్ సార్వభౌమ దేశమని, సొంత నిర్ణయాలు తీసుకునే సామర్థ్యం కలిగి ఉందని ఆయన అన్నారు.

## రాష్ట్రాన్ని మద్యం మాఫియాగా తయారు చేసింది జగన్ కాదా

ఆంధ్రప్రదేశ్‌లోని తంబళ్లపల్లి కల్తీ మద్యం కేసుపై అధికార తెలుగుదేశం, ప్రతిపక్ష వైసీపీ నేతల మధ్య మాటల యుద్ధం కొనసాగుతోంది. ఈ అంశంపై వైసీపీ నేత, మాజీ మంత్రి పేర్ని నాని చేసిన విమర్శలకు మంత్రి కొల్లు రవీంద్ర తీవ్రంగా స్పందించారు. మద్యం మాఫియా వెనుక వైసీపీ నాయకుల హస్తం ఉందని ఆయన ఆరోపించారు.కృష్ణాజిల్లాలో పర్యటించిన సందర్భంగా మంత్రి కొల్లు రవీంద్ర మీడియాతో మాట్లాడారు. రాష్ట్రాన్ని మద్యం మాఫియాగా తయారు చేసింది జగన్ కాదా అని ప్రశ్నించారు. వైసీపీ పెద్దలకు సౌత్ ఆఫ్రికాలో మద్యం వ్యాపారాలు లేవా అని అడిగారు.నకిలీ మద్యం కేసు వెనుక ఎంతటివారలున్నా విడిచిపెట్టమని, అవసరమైతే పీడీ యాక్ట్ కింద కేసులు నమోదు చేస్తామని హెచ్చరించారు. కల్తీ మద్యం వెనుక ఉన్న మూలాలను అన్నింటినీ బయటకు తీస్తున్నామని తెలిపారు. తంబళ్లపల్లి వద్ద కల్తీ మద్యాన్ని గుర్తించింది తమ ఎక్సైజ్ శాఖ అధికారులేనని మంత్రి కొల్లు అన్నారు.నిరంతరం ఎన్‌ఫోర్స్‌మెంట్ చేస్తున్నాం కాబట్టే కల్తీ మద్యాన్ని గుర్తించి బాధ్యులపై చర్యలు తీసుకోవడం జరిగిందన్నారు.

## ప్రభుత్వంపై పోరాడతాం

అధ్యక్షతన జరిగిన జిల్లా పార్టీ విస్తృతస్థాయి సమావేశంలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వైసీపీ కార్యకర్తలపై అక్రమ కేసులు పెట్టి వేధిస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. ప్రతి నియోజకవర్గంలో ఉన్న సమస్యలు తమ దృష్టిలో ఉన్నాయని, కేసులకు భయపడాల్సిన పని లేదన్నారు. వర్షాల వల్ల ప్రజలు ఇబ్బంది పడుతున్నా ప్రభుత్వం పట్టించుకోవటం లేదని చెప్పారు.డయేరియా బాధితులను అలాగే వదిలేసిందని విమర్శించారు. జగన్ దూర దృష్టితో 17 మెడికల్ కాలేజీలు కి శ్రీకారం చుడితే ప్రభుత్వం వాటిని ప్రైవేట్ పరం చేస్తుందని తెలిపారు. విద్యా వైద్యం పేదలకు అందుబాటులో ఉంచాలని జగన్ పని చేశారని పేర్కొన్నారు. ప్రభుత్వ వైఫల్యాలను ప్రజల్లోకి తీసుకెళ్తామని చెప్పారు.కల్తీ మద్యం చేసింది కూటమి ప్రభుత్వం అని ..నిందలు వేసేది మాత్రం వైసీపీ మీద అని ధ్వజమెత్తారు. 'గ్రామ మండల స్థాయి కమిటీలు అన్ని పూర్తి చేస్తాం. పార్టీ అధినేత జగన్ ఆదేశం ప్రకారం 29 అనుబంధ విభాగాల నియామకం జరుగుతుంది. కోటి సంతకాల సేకరణ చేస్తాం, దాని ద్వారా ప్రభుత్వం పై పోరాడతాం." అని వైవీ సుబ్బారెడ్డి వార్నింగ్ ఇచ్చారు.

## 'జూబ్లీహిల్స్' ఉప ఎన్నిక..
## విజయశాంతి సంచలన ఆరోపణ!

హైదరాబాద్: జూబ్లీహిల్స్ ఉపఎన్నికలో కాంగ్రెస్ పార్టీ గెలుపు ఖాయమని తేలడంతో బీఆర్ఎస్ పార్టీ అనైతిక అవగాహన కుదుర్చుకునేందుకు కుట్రలు చేస్తోందని కాంగ్రెస్ ఎమ్మెల్సీ విజయశాంతి ఆరోపించారు. 'జూబ్లీహిల్స్ ఎన్నికలో బీజేపీ పోటీ చేస్తున్న కారణంగా మిత్ర ధర్మం కోసం ఈ ఎన్నికల్లో పోటీ నుంచి వైదొలగుతున్నట్టు తెలుగుదేశం పార్టీ ప్రకటించింది. బీజేపీ డమ్మీ అభ్యర్థిని బరిలోకిదింపి తన రహస్య మిత్రపక్షమైన బీఆర్ఎస్‌ను గెలిపించేందుకు వ్యూహాలు రచిస్తున్నట్టు ప్రచారం జరుగుతోంది. పైకి బీజేపీకి మద్దతిస్తున్నట్టు టీడీపీ ప్రకటించినా, రహస్యంగా బీఆర్ఎస్ గెలుపు కోసం తెలుగుదేశం కార్యకర్తలు పనిచేయాలని సందేశం పంపినట్టు తెలుస్తోంది. కాంగ్రెస్ విజయావకాశాలను దెబ్బతీయాలనే కుట్రతో టీడీపీ మద్దతు బీఆర్ఎస్‌కు లభించే విధంగా బీజేపీ రహస్య అవగాహన కుదిర్చినట్టు సమాచారం. బీఆర్ఎస్, బీజేపీ, టీడీపీల అవకాశవాద రాజకీయాన్ని జూబ్లీహిల్స్ ఓటర్లకు వివరించే బాధ్యతను స్థానికంగా ఉన్న ప్రతి కాంగ్రెస్ కార్యకర్త తీసుకోవాలని కోరుతున్నాను'అని సోమవారం విజయశాంతి ఎక్స్ వేదికగా పిలుపునిచ్చారు.

## రేవంత్ మీ పరువు కాపాడుకోండి

రాష్ట్ర వ్యాప్తంగా ఇంటర్ గెస్ట్ లెక్చరర్ల కు గత 9 నెలలుగా వేతనాలు చెల్లించకపోవడం పట్ల మాజీ మంత్రి హరీశ్‌రావు ప్రభుత్వం ఫైర్ అయ్యారు.ఈ మేరకు ఆయన సోషల్ మీడియా ప్లాట్‌ఫామ్ ట్విట్టర్ వేదికగా ట్వీట్ చేశారు. సాక్షాత్తూ సీఎం రేవంత్ రెడ్డి సొంత జిల్లా వికారాబాద్‌తో సహా రాష్ట్ర వ్యాప్తంగా ఇంటర్ గెస్ట్ లెక్చరర్లకు వేతనాలు చెల్లించలేదని ఆరోపించారు. జీతాలు అందక వారంతా ఉద్యోగాలు మానేసే పరిస్థితి కల్పించడం దుర్మార్గమని ధ్వజమెత్తారు.బతుకమ్మ, దసరా పండుగలు కూడా జరుపుకోకుండా లెక్చరర్లు పస్తులు ఉండేలా చేసిన పాపం ఈ పాపిష్టి కాంగ్రెస్ ప్రభుత్వానిదని హరీశ్‌రావు ఆగ్రహం వ్యక్తం చేశారు. నెలల తరబడి జీతాలు పెండింగ్‌లో ఉంటే వారి బతుకులు ఎలా సాగాతాయని, కుటుంబ పోషణ ఎలా అని ప్రశ్నించారు. అధికారులను కలిసి ఎన్నిసార్లు విన్నవించినా ఫలితం లేకపోవడంతో.. ఓపిక నశించి గెస్ట్ లెక్చరర్లు కళాశాలకు వెళ్లకూడదని నిర్ణయించుకున్నారని తెలిపారు. వాళ్లంతా కాలేజీలకు వెళ్లకపోతే విద్యార్థులకు పాఠాలెవరు చెబుతారు.. సిలబస్ ఎవరు పూర్తి చేస్తారని ప్రశ్నించారు.

## ఏదో సరదాగా అన్నంత మాత్రాన..'

కోర్టుల్లో కేసుల విచారణల సమయంలో న్యాయమూర్తులు సరదాగా చేసే వ్యాఖ్యలను కూడా సోషల్ మీడియాలో తప్పుగా ప్రచారం చేస్తున్నారని సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ బీఆర్ గవాయ్ ఆగ్రహం వ్యక్తం చేశారు. కోర్టులో తనపై దాడి జరిగిన మరుసటిరోజే ఆయన ఈ వ్యాఖ్యలు చేయడంతో ప్రాధాన్యత సంతరించుకుంది సర్వీస్ కండిషన్స్, వేతనాలు, వృత్తిగతమైన పురోగతిపై ఆల్ ఇండియా జడ్జెస్ అసోసియేషన్ దాఖలు చేసిన పిటిషన్‌ను జస్టిస్ కే వినోద్ చంద్రన్‌తో కలిసి జస్టిస్ గవాయ్ మంగళవారం విచారించారు. ఈ సందర్భంగా జస్టిస్ కే వినోద్‌తో తన గత అనుభవాన్ని జస్టిస్ గవాయ్ వివరించారు. 'ఇటీవల ధీరజ్ మోర్ కేసు విచారణ సందర్భంగా నా సహోదరుడు (జస్టిస్ కే వినోద్‌ని ఉద్దేశించి..) ఏదో వ్యాఖ్యానించబోయారు. ఆయనను నేను ఆపాను. లేదంటే తెల్లారి సోషల్ మీడియాలో ఏమేం ప్రచారం చేసేవారో తెలియదు. అందుకే ఆయనను నాకు మాత్రమే వినపడేలా చెప్పమన్నాను'అని జస్టిస్ గవాయ్ తెలిపారు. కాగా, ఈ కేసు విచారణను ధర్మాసనం ఐదుగురు న్యాయమూర్తుల రాజ్యాంగ ధర్మాసనానికి బదిలీ చేసింది. కొద్దిరోజుల క్రితం ఖజురహో ఆలయంలో ధ్వంసమైన విష్ణు విగ్రహాన్ని మళ్లీ ఏర్పాటుచేసేలా ఆదేశాలివ్వాలని దాఖలైన ప్రజాప్రయోజన వ్యాజ్యం (పిల్) విచారణ సందర్భంగా జస్టిస్ గవాయ్ సరదాగా చేసిన వ్యాఖ్యలు తీవ్ర విమర్శలకు దారితీసిన విషయం తెలిసిందే.

## మెడికల్ కాలేజీల ప్రైవేటీకరణపై ప్రజా ఉద్యమం

నర్సీపట్నం ప్రభుత్వ మెడికల్ కాలేజీని ఈ నెల 9న తాను సందర్శిస్తానని.. అదే రోజు నుంచే ఉద్యమ కార్యాచరణకు శ్రీకారం చుడుతున్నట్లు ప్రకటించారు. మెడికల్ కాలేజీల ప్రైవేటీకరణపై ప్రజలకు పూర్తి అవగాహన కల్పించేందుకు ఈనెల 10వ తేదీన గ్రామ, వార్డు స్థాయిల్లో మొదలయ్యే రచ్చబండ కార్యక్రమం నవంబరు 22 వరకు కొనసాగుతుందని తెలిపారు.ఈనెల 28న నియోజకవర్గ కేంద్రాల్లో, నవంబరు 12న జిల్లా కేంద్రాల్లో ర్యాలీలు నిర్వహిస్తామన్నారు. మెడికల్ కాలేజీల ప్రైవేటీకరణను వ్యతిరేకిస్తూ రాష్ట్రవ్యాప్తంగా సేకరించే కోటి సంతకాల పత్రాలను నవంబరు 23న నియోజకవర్గాల నుంచి జిల్లా కేంద్రాలకు, నవంబరు 24న అక్కడి నుంచి విజయవాడకు తరలిస్తామన్నారు. అనంతరం గవర్నర్‌ను కలిసి అన్ని విషయాలు నివేదిస్తామన్నారు. సేకరించిన కోటి సంతకాల పత్రాలు గవర్నర్‌కు అందజేస్తామన్నారు.మంగళవారం తాడేపల్లిలోని వైఎస్సార్‌సీపీ కేంద్ర కార్యాలయంలో పార్టీ రీజినల్ కో%-%ఆర్డినేటర్లు, జిల్లా అధ్యక్షులు, పార్లమెంటు నియోజకవర్గాల పరిశీలకులతో వైఎస్ జగన్ సమావేశమయ్యారు. ముఖ్యంగా కొత్త మెడికల్ కాలేజీల ప్రైవేటీకరణ.. యథేచ్ఛగా సాగుతున్న నకిలీ మద్యం విక్రయాలను ప్రజల్లోకి మరింత బలంగా తీసుకెళ్లాలని సూచించారు. ప్రజలకు విస్తృత అవగాహన కల్పించేలా చొరవ చూపాలని ఆదేశించారు. సమావేశంలో వైఎస్ జగన్ ఏమన్నారంటే..

ప్రభుత్వమే ఎందుకు నిర్వహించాలంటే..?

మనం మన హయాంలో శ్రీకారం చుట్టిన 17 మెడికల్ కాలేజీల్లో 10 కళాశాలలను ప్రైవేటుకు కట్టబెడుతూ పేదలకు చంద్రబాబు తీవ్ర ద్రోహం చేస్తున్నారు. రాష్ట్రంలో 1923 నుంచి 2019 వరకు కేవలం 12 ప్రభుత్వ మెడికల్ కాలేజీలు మాత్రమే ఉంటే మనం ఒక విజన్‌తో ఏకంగా 17 మెడికల్ కాలేజీలను ప్రభుత్వ రంగంలో తెచ్చాం. దీనిపై అందరూ ఆలోచన చేయాలని కోరుతున్నా. మీరు ప్రజల్లోకి వెళ్లినప్పుడు ఈ విషయాన్ని మాట్లాడమని కోరుతున్నా.అసలు గవర్నమెంట్ ఎందుకు స్కూళ్లను నడుపుతుంది? ఎందుకు ఆస్పత్రులను నడుపుతుంది? ఎందుకు ఆర్టీసీ బస్సులను నడుపుతుంది? వాటిని ప్రభుత్వాలే ఎందుకు నడుపుతున్నాయి? ఎందుకంటే.. ప్రభుత్వాలు అవి చేయకపోతే ప్రైవేటు ఎక్స్‌ప్లాయిటేషన్ (దోపిడీ) జరుగుతుంది. ప్రభుత్వం కనుక ఆస్పత్రులను నడపకపోతే ప్రైవేటు ఆస్పత్రుల్లో దోపిడీతో ఏ పేదవాడికీ వైద్యం అందని దుస్థితి తలెత్తుతుంది. ప్రభుత్వం కనుక స్కూళ్లను నడపకపోతే.. నారాయణ, చైతన్య యాజమాన్యానికి ఫీజులు కట్టలేక పేదలు తమ పిల్లలను చదివించలేని పరిస్థితిలోకి వెళ్లిపోతారు. గవర్నమెంట్ ఆర్టీసీ బస్సులను నడపకపోతే.. ప్రైవేటు ఆపరేటర్ల దెబ్బకు ఎవరూ ఒక ఊరు నుంచి ఇంకో ఊరికి వెళ్లే పరిస్థితి ఉండదు. అందుకే గవర్నమెంట్ వీటన్నింటిలో ఎంటరవుతుంది. అందుకనే ప్రభుత్వం స్కూళ్లను, బస్సులను, హాస్పటళ్లను నిర్వహించాలి. లేదంటే ప్రైవేటు దోపిడీకి అడ్డూ అదుపూ ఉండదు.

జిల్లా మొత్తానికి హబ్‌గా..

మన హయాంలో ప్రతి జిల్లాలో ఒక టీచింగ్ హాస్పటల్‌ను తెచ్చే ప్రయత్నం చేశాం. ఒక మెడికల్ కాలేజీ తీసుకొచ్చాం. ఒక మెడికల్ కాలేజీ రాకతో 8 అసెంబ్లీ సెగ్మెంట్ల పరిధిలో ప్రైవేటు దోపిడీ ఆగిపోతుంది. ప్రొఫెసర్లు, అసిస్టెంట్ ప్రొఫెసర్లు, మెడికల్ స్టూడెంట్లు, నర్సింగ్ స్టూడెంట్లు టీచింగ్ హాస్పటల్లో పని చేస్తారు. రకరకాల విభాగాలతో సూపర్ స్పెషాలిటీ సేవలు అక్కడ అందుబాటులోకి వస్తాయి. తద్వారా పేద, మధ్యతరగతి వారికి ఉచితంగా వైద్యం అందుబాటులోకి వస్తుంది. ఇదే కాకుండా జిల్లా మొత్తానికి టీచింగ్ హాస్పటల్ ఒక హబ్‌గా పని చేస్తుంది. పేదవాడికి ఉచితంగా వైద్యం అందుతుంది. అందుకే ప్రివెంటివ్ కేర్ మన పాలనలో సువర్ణాధ్యాయంగా నిలిచింది.

మెడికల్ సీట్లు పెరిగేవి..

నేను ముఖ్యమంత్రి అయ్యే వరకు రాష్ట్రంలో అందుబాటులో ఉన్న మెడికల్ సీట్లు 2,360 మాత్రమే. మనం ఏర్పాటు చేసిన 17 మెడికల్ కాలేజీల ద్వారా మరో 2,550 సీట్లు అదనంగా అందుబాటులోకి వచ్చేవి. మొత్తంగా 4,900 మందికిపైగా డాక్టర్లు ప్రతి సంవత్సరం బయటికి వచ్చేవారు. అంతమంది డాక్టర్లు మన రాష్ట్రంలో అందుబాటులో ఉండే పరిస్థితి ఉత్పన్నముయ్యేది. అది కూడా మెడికల్ సీట్లలో 50 శాతం కోటా ఉచితం. గవర్నమెంట్ మెడికల్ కాలేజీలు కాబట్టి మిగిలిన 50 శాతం సీట్లు కూడా ప్రైవేటు మెడికల్ కాలేజీలతో పోలిస్తే తక్కువ ఫీజుకే విద్యార్థులకు అందుబాటులో ఉంటాయి. చంద్రబాబు ఇప్పుడు ప్రైవేటీకరణ ద్వారా పేద, మధ్యతరగతి విద్యార్థులకు అన్యాయం చేస్తున్నారు. ఉచిత వైద్యం పేద, మధ్యతరగతి ప్రజలకు అందుబాటులో లేకుండా చేస్తున్నారు.

ఏడు కాలేజీలు పూర్తి చేశాం..

మన హయాంలో 17 మెడికల్ కాలేజీలకు శ్రీకారం చుట్టి ఐదింటిని పూర్తి చేశాం. వాటితోపాటు పాడేరు మెడికల్ కాలేజీని కూడా కలిపితే 800 ఎంబీబీఎస్ సీట్లు ఇప్పటికే అందుబాటులోకి వచ్చేశాయి. విజయనగరం, రాజమండ్రి, ఏలూరు, మచిలీపట్నం, నంద్యాల.. ఇలా ఐదు మెడికల్ కాలేజీలు మనం అధికారంలో ఉండగానే 2023%-%24లోనే ప్రారంభమయ్యాయి. మరో రెండు కాలేజీలు.. పాడేరు, పులివెందుల మెడికల్ కాలేజీలను కూడా ప్రారంభించేందుకు చంద్రబాబు రాకముందే కేంద్ర ప్రభుత్వం అనుమతి ఇచ్చేసింది. పులివెందుల మెడికల్ కాలేజీకి 50 మెడికల్ సీట్లు శాంక్షన్ అయితే.. మాకొద్దంటూ చంద్రబాబు అడ్డుకుని ఎన్ఎంసీకి లేఖ రాయించారు.

9 నుంచి కార్యాచరణ

కూటమి సర్కారు ప్రజా కంటక పాలనను నిలదీస్తూ అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తాం. నర్సీపట్నం ప్రభుత్వ మెడికల్ కాలేజీని ఈనెల 9న నేను స్వయంగా సందర్శిస్తా. ఆ రోజుతో ఈ కార్యాచరణ ప్రారంభమవుతుంది. మర్నాడు 10వ తేదీన గ్రామ, వార్డు స్థాయిల్లో రచ్చబండ కార్యక్రమం మొదలై నవంబరు 22 వరకు కొనసాగుతుంది. అక్టోబరు 28న నియోజకవర్గ కేంద్రాల్లోనూ, నవంబరు 12న జిల్లా కేంద్రాల్లోనూ ర్యాలీలు నిర్వహిస్తాం. రాష్ట్రవ్యాప్తంగా సేకరించిన కోటి సంతకాల పత్రాలు నవంబరు 23న నియోజకవర్గాల నుంచి జిల్లా కేంద్రాలకు, 24న జిల్లా కేంద్రాల నుంచి విజయవాడకు తరలిస్తారు. అనంతరం గవర్నర్‌ను కలిసి అన్ని విషయాలు నివేదించి కోటి సంతకాల పత్రాలు అందజేస్తాం. మనం దాదాపు రూ.3 వేల కోట్లు మెడికల్ కాలేజీలకు ఖర్చు చేశాం. ఇక మిగిలింది రూ.5 వేల కోట్లు. ఇన్ని లక్షల కోట్లు బడ్జెట్ ఉన్న రాష్ట్రంలో సంవత్సరానికి రూ.1000 కోట్లు చొప్పున మిగిలిన మెడికల్ కాలేజీలను పూర్తి చేయడానికి ఖర్చు పెట్టలేరా? వాటిని పూర్తి చేయడానికి మన హయాంలోనే నాబార్డ్ ఫండింగ్ తీసుకువచ్చాం.

## దేశంలో అసహనం అత్యున్నత స్థాయికి చేరుకుంది

ముగ్గురు రైతులు ఆత్మహత్య చేసుకొని ప్రాణాలు విడిచారు. ఈ విషాద సంఘటనలపై ఎక్స్ వేదికగా మాజీ మంత్రి, బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ స్పందిస్తూ.. దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు.ఆయన తన ట్వీట్‌లో తెలంగాణలో ఒకేరోజు ముగ్గురు రైతులు ఆత్మహత్య చేసుకోవడం అత్యంత బాధాకరం. రాజన్న సిరిసిల్ల జిల్లా వేములవాడ మండలం అచ్చన్నపేటలో మొగిలి లక్ష్మణ్(45), మహబూబాబాద్ జిల్లా కేసముద్రం మండలం నారాయణపురం పీక్లా తండా లో గూగులోత్ భాస్కర్(40), హన్మకొండ జిల్లా శాయంపేట మండల కేంద్రంలో నాలికె అనిల్(29) అనే ఈ ముగ్గురు రైతుల బలవన్మరణాలకు ముఖ్యమంత్రి రేవంతే పూర్తి బాధ్యుడు. సీఎం చేతకానితనంతో సృష్టించిన సాగునీటి సంక్షోభంతో బోర్లు వేసి బొక్క బోర్లా పడి ఒకరు ప్రాణాలు తీసుకున్నాడు.పెట్టుబడి సాయం లేక ఆర్థిక భారంతో అప్పుల పాలై ఇంకొకరు బలయ్యారు. భారీ వర్షాలతో నష్టపోయిన పంటకు పరిహారం అందక మరొక యువ రైతు కుటుంబాన్ని విషాదంలో ముంచి తనువు చాలించాడు. ఇలా రేవంత్ సర్కార్ తెచ్చిన ఈ వ్యవసాయ సంక్షోభం నుంచి గట్టెక్కలేక అన్నదాతలు వరుసగా తమ నిండు ప్రాణాలు బలి తీసుకుంటున్నారు. కేసీఆర్ పదేళ్ల ప్రస్థానం లో రైతుల ఆత్మహత్యలు 96 శాతం తగ్గాయని ఇటీవలే %చీజ=దీ% నివేదిక తేల్చి చెబితే.. మళ్ళీ కాంగ్రెస్ పాలన రాగానే రైతు కుటుంబాల్లో ఈ మరణమృదంగం ప్రమాద ఘంటికలు మోగిస్తోంది." అని రాసుకొచ్చారు.అలాగే సమైక్య రాష్ట్రంలో ఉన్నప్పుడు జరిగిన స్థాయిలో మరోసారి తెలంగాణ గడ్డపై రైతుల ఆత్మహత్యలు చోటు చేసుకోవడం విషాదమే కాదు.. ముంచుకొస్తున్న విలయానికి సంకేతమని రైతన్నలు అధైర్యపడవద్దని, కొట్లాడి తెచ్చుకున్న తెలంగాణలో కేసీఆర్ సారథ్యంలో మళ్లీ వ్యవసాయాన్ని గాడిన పెట్టుకుందామని, అప్పటి వరకు సంఘటితంగా పోరాడదామని, రైతు వ్యతిరేక రేవంత్ సర్కారుకు బుద్ధి చెబుదామని ఈ సందర్భంగా ఎక్స్ వేదిగా కేటీఆర్ తెలంగాణ రైతులకు పిలుపునిచ్చారు.జూబ్లీహిల్స్ అసెంబ్లీ నియోజకవర్గంలో కాంగ్రెస్ నాయకుడు ఓటరు కార్డులు పంపిణీ చేయడంపై బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ తీవ్రంగా స్పందించారు. స్థానిక కాంగ్రెస్ నాయకుడు నవీన్ యాదవ్ కేంద్ర ఎన్నికల సంఘం నిబంధనలకు విరుద్ధంగా ఓటరు కార్డులను పంపిణీ చేయడంతో ఆయనపై క్రిమినల్ కేసు నమోదైంది. ఎన్నికల కోడ్‌ను ఉల్లంఘించినందుకు గాను అతనిపై బీఎన్ఎస్ 170, 171, 174తో పాటు ప్రజాప్రాతినిధ్య చట్టం కింద కేసు నమోదు చేశారు.ఈ అంశంపై కేటీఆర్ స్పందిస్తూ, ఆయన కేవలం కాంగ్రెస్ నాయకుడే కాకుండా, ఉప ఎన్నికల్లో టిక్కెట్‌ను కూడా ఆశిస్తున్నారని, అలాంటి వ్యక్తి పంపిణీ చేయడమేమిటని ప్రశ్నించారు. గుర్తింపు కార్డులు, ఓటరు కార్డులు పంపిణీ చేయడానికి ఆయనకు అధికారం ఎవరిచ్చారని నిలదీశారు.కేంద్ర ఎన్నికల సంఘం తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీకి లేదా నవీన్ యాదవ్‌కు ఆ బాధ్యతలు అప్పగించిందా అని ప్రశ్నించారు. రాహుల్ గాంధీ ఇటీవల ఓట్ చోరీ గురించి ఆరోపణలు చేస్తున్నారని, కానీ ఇది దాని కంటే పెద్ద నేరమని కేటీఆర్ ఆగ్రహం వ్యక్తం చేశారు.సుప్రీంకోర్టులో ఓ కేసు విచారణ సందర్భంగా.. జజీ× గవాయ్ పై 71 ఏళ్ల లాయర్ దాడికి పాల్పడ్డారు. ఈ ఘటన దేశవ్యాప్తంగా సంచలనంగా మారడంతో..పాటు హాట్ టాపిక్ గా మారింది. ఈ అనూహ్య ఘటనపై మాజీ మంత్రి, బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ఈ రోజు ఎక్స్ వేదికగా స్పందించారు. దేశంలో అసహనం అత్యున్నత స్థాయికి చేరుకుందని ట్వీట్ చేశారు. ఆయన తన ట్వీట్‌లో :మన దేశంలో అసహనం అత్యున్నత స్థాయికి చేరుకుంది.నిన్న సుప్రీం కోర్టులో గవాయ్ పై దాడి జరిగినప్పుడు దీనికి ఒక దారుణమైన సంకేతంగా కనిపించింది. ప్రధాన న్యాయమూర్తి . గవాయ్ పై జరిగిన దాడిని తీవ్రంగా, ఖండిస్తున్నాను. న్యాయ గౌరవంపై జరిగిన ఈ అవమానకరమైన దాడి కేవలం ఒక వ్యక్తి పైనే కాదు, సంస్థపైనే జరిగిన దాడి. విశ్వాసం వంటి సున్నితమైన అంశాలపై కూడా ఏ భిన్నాభిప్రాయం హింసను సమర్థించదు. ఇటువంటి ప్రవర్తన ప్రజాస్వామ్య పునాదినే బెదిరిస్తుంది" అని కేటీఆర్ తన అభిప్రాయాన్ని ట్వీట్ రూపంలో రాసుకొచ్చారు.

## 'గిరిజన విద్యార్థులు చనిపోతే సీఎం చంద్రబాబు పట్టించుకోరా?'

అని నిలదీశారు వైఎస్సార్‌సీపీ నేత సీదిరి అప్పలరాజు. ఇందులో ఇద్దరు విద్యార్థినులు చనిపోయినా చంద్రబాబు గానీ, ఆయన నేతృత్వంలోని ప్రభుత్వం కానీ కనీసం పట్టించుకోలేదన్నారు. విద్యార్థులను పరామర్శించడానికి విశాఖ కేజీహెచ్‌కు వెళ్లిన సీదిరి అప్పలరాజు.. మీడియాతో మాట్లాడారు. ' గిరిజన విద్యార్థులు చనిపోతే సీఎం చంద్రబాబు పట్టించుకోరా?,గిరిజన విద్యార్థుల ఆరోగ్యం ప్రభుత్వానికి పట్టదా?, పవన్‌కు జలుబు చేస్తే సీఎం చంద్రబాబు పరామర్శిస్తారు. గిరిజన విద్యార్థుల మరణాలు.. ప్రభుత్వ హత్యలే. గతంలె నాడు-నేడు ద్వారా విద్యార్థులకు ఎన్నో సౌకర్యాలు కల్పించాం' అని సీదిరి అప్పలరాజు స్పష్టం చేశారు. కాగా, పార్వతీపురం మన్యం జిల్లాలోని కురుపాం గురుకుల బాలికల పాఠశాలకు చెందిన పలువురు విద్యార్థినులు పచ్చకామెర్ల బారిన పడిన విషయం తెలిసిందే. వీరిలో తొమ్మిదో తరగతి విద్యార్థిని తోయిక కల్పన, 10వ తరగతికి చెందిన పువ్వల అంజలి పచ్చకామెర్లతో మృత్యువాత పడ్డారు. మంగళవారం మరో ఏడుగురు విద్యార్థినులు ఆస్పత్రిలో చేరడంతో.. ప్రస్తుతం కేజీహెచ్‌లో చికిత్స పొందుతున్న వారి సంఖ్య 50కి చేరుకుంది. ప్రాథమిక చికిత్స కోసం కురుపాం సామాజిక ఆరోగ్య కేంద్రంలో 15 మంది విద్యార్థులకు చికిత్స అందిస్తున్నారు. కేజీహెచ్ ఆస్పత్రి నుంచి రికవరీ అయిన కొంతమందిని డిశ్చార్జ్ చేసినట్లు తెలుస్తోంది. పాఠశాలలో మంచి నీటి వసతులు, మరుగుదొడ్లు, మరియు పోషకాహారం సరిగా లేకపోవడం వల్ల ఈ పరిస్థితి ఏర్పడిందని తల్లిదండ్రులు ఆరోపిస్తున్నారు. ఆకాశంలో ప్రతి సెకను వారి అపార బాధ్యతలు, అత్యాధునిక విమానాలను సమర్థవంతంగా నియంత్రించడం, అత్యవసర పరిస్థితుల్లో సహాయకార చర్యలలో పాల్గొనడం - ఇవన్నీ వారి ప్రతీక్షణం శిక్షణ ఫలితాలు.ప్రస్తుత విపత్తులు, అత్యంత క్లిష్ట పరిస్థితులు, దేశ సరిహద్దులలో ఎదురయ్యే సవాళ్లలోనూ, భారత వైమానిక దళం సజాగ్రతతో, ప్రొఫెషనలిజంతో, అపార ధైర్యంతో పనిచేస్తుంది. ప్రతి ఫ్లైట్, ప్రతి రోడ్డు-ప్యాట్రోల్, ప్రతి రక్షణ కార్యకలాపం దేశ భద్రతకు విలువైన సూత్రంగా నిలుస్తుంది. ఈ రోజు మనం కేవలం వైమానిక యోధుల శౌర్యాన్ని గౌరవించటం మాత్రమే కాదు. వారి కుటుంబాల త్యాగాలను, వారి నిరంతర సవాళ్లను కూడా గుర్తు చేసుకోవాలి. వారి ప్రతి బద్ధతే భారత ఆకాశాన్ని సురక్షితం చేస్తూ, ప్రతి భారతీయుడికి గర్వాన్ని ప్రసాదిస్తుంది.టెలికాం రంగంలో భారత్ మరో కీలక మైలురాయిని అందుకుంది. దేశీయంగా అభివృద్ధి చేసిన 'మేడ్-ఇన్-ఇండియా 4జీ స్టాక్' ఇప్పుడు ఎగుమతికి సిద్ధంగా ఉందని ప్రధాని నరేంద్ర మోదీ బుధవారం ప్రకటించారు. ఇండియా మొబైల్ కాంగ్రెస్ (ఐఎంసీ) 2025 ప్రారంభ సదస్సులో ఆయన మాట్లాడుతూ, 'ఆత్మనిర్భర్ భారత్' దార్శనికతకు ఇది నిదర్శనమని అన్నారు.గత దశాబ్ద కాలంలో దేశ టెలికాం రంగం అద్భుతమైన పురోగతి సాధించిందని ప్రధాని గుర్తుచేశారు. ఒకప్పుడు 2జీ నెట్‌వర్క్ కోసం ఇబ్బంది పడిన స్థాయి నుంచి "ఒకప్పుడు వెనుకబడిన మనం, ఇప్పుడు చాలా దూరం ప్రయాణించాం. నేడు దేశం నలుమూలలా 5జీ అందుబాటులో ఉంది" అని ప్రధాని తెలిపారు. దేశవ్యాప్తంగా లక్ష టవర్ల ఏర్పాటు ప్రపంచ దృష్టిని ఆకర్షించిందని, భారీ టెలికాం మౌలిక సదుపాయాలను .ఈ కొత్త 4జీ టెక్నాలజీ ద్వారా వేగవంతమైన ఇంటర్నెట్, నమ్మకమైన సేవలు, అంతరాయం లేని కనెక్టివిటీ సాధ్యమవుతాయని, ఇది టెక్నాలజీలో భారత్ స్థానాన్ని మరింత బలోపేతం చేస్తుందని మోదీ చెప్పారు.

## రాయవరం బాణసంచా కేంద్రం పేలుడు ఘటన కలచివేసింది

తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. ఈ దురదృష్టకర సంఘటనలో పలువురు ప్రాణాలు కోల్పోవడం తనను తీవ్రంగా కలచివేసిందని తెలిపారు.ఈ ఘటన తెలిసిన వెంటనే ఉన్నతాధికారులతో ఫోన్‌లో మాట్లాడి వివరాలు ఆరా తీశానని చంద్రబాబు వెల్లడించారు. ప్రమాదానికి గల కారణాలు, ప్రస్తుత పరిస్థితి, సహాయక చర్యల పురోగతిపై సమీక్షించినట్టు వివరించారు. సీనియర్ అధికారులు తక్షణమే సంఘటనా స్థలానికి చేరుకుని సహాయక కార్యక్రమాలను స్వయంగా పర్యవేక్షించాలని స్పష్టమైన ఆదేశాలు జారీ చేశానని తెలిపారు.కాగా, ఈ ప్రమాదంలో గాయపడిన వారికి సాధ్యమైనంత ఉత్తమమైన వైద్య సేవలు అందించాలని ఆయన అధికారులను ఆదేశించారు. బాధితుల వైద్యానికి అవసరమైన అన్ని ఏర్పాట్లు చేయాలని సూచించారు.ప్రమాదంలో సర్వం కోల్పోయిన బాధిత కుటుంబాలకు ప్రభుత్వం అండగా నిలుస్తుందని చంద్రబాబు భరోసా ఇచ్చారు. వారిని అన్ని విధాలుగా ఆదుకుంటామని హామీ ఇచ్చారు. మృతుల కుటుంబాలకు ఆయన ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు.రాయవరంలోని గణపతి గ్రాండ్ బాణసంచా తయారీ కేంద్రంలో జరిగిన ఈ దుర్ఘటనలో ఆరుగురు ప్రాణాలు కోల్పోయారు. మృతుల సంఖ్య ఇంకా పెరిగే అవకాశం ఉందని తెలుస్తోంది. పోరాటం చేస్తామని తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత స్పష్టం చేశారు. గన్‌పార్కు అమరవీరుల స్థూపం వద్ద గ్రూప్-1 విద్యార్థులు చేపట్టిన ఆందోళనలో ఆమె పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ గ్రూప్-1 అభ్యర్థులకు అండగా ఉంటామని హామీ ఇచ్చారు.ప్రిలిమ్స్ పరీక్షల నుంచే అవకతవకలు జరుగుతున్నాయని ఆమె విమర్శించారు. కాంగ్రెస్ పార్టీ పేరు కోసం బోగస్ ఉద్యోగాలు ఇవ్వవద్దని విజ్ఞప్తి చేశారు. యువకులు ఏళ్ల తరబడి ఉద్యోగాల కోసం కష్టపడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. కాంగ్రెస్ పార్టీ నిరుద్యోగుల పేరు చెప్పుకుని అధికారంలోకి వచ్చిందని, రాహుల్ గాంధీ అశోక్ నగర్ వెళ్లి హామీ ఇచ్చారని గుర్తు చేశారు.గ్రూప్-1 పరీక్షలు పారదర్శకంగా నిర్వహించాలని కవిత డిమాండ్ చేశారు. అధికారంలోకి వస్తే 2 లక్షల ఉద్యోగాలు ఇస్తామన్న కాంగ్రెస్ ఇప్పటి వరకు ఇచ్చిందేమీ లేదని విమర్శించారు. అధికారంలోకి వచ్చాక పాత ఉద్యోగాలనే భర్తీ చేశారని ఎద్దేవా చేశారు. గ్రూప్-1 అంశంపై ప్రొఫెసర్ హరగోపాల్ మాట్లాడాలని ఆమె డిమాండ్ చేశారు. విద్యార్థులు ఆయనను నమ్మారని, వారి పక్షాన నిలబడాలని సూచించారు.కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ మాటలు నమ్మి నిరుద్యోగులు కాంగ్రెస్ పార్టీకి అధికారం ఇచ్చారని అన్నారు తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత. నిరుద్యోగుల కాళ్లు పట్టుకొని ఓట్లు అడిగి, వారినే మోసం చేశారు అంటూ ఘాటు విమర్శలు చేశారు. తెలంగాణ తెచ్చుకుందే నియామకాల కోసం.. నిరుద్యోగులను మోసం చేసిన కాంగ్రెస్‌కు వాళ్లు తగిన బుద్ధి చెబుతారని కామెంట్స్ చేశారు.గ్రూప్ 1 పరీక్షల్లో అక్రమాలు, నిరుద్యోగులకు న్యాయం చేయాలని కోరుతూ తెలంగాణ జాగృతి ఆందోళన చేపట్టింది. గన్ పార్క్ వద్ద నిరుద్యోగులకు మద్దతుగా తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత ధర్నాకు దిగారు. ధర్నా కార్యక్రమంలో పెద్ద ఎత్తున జాగృతి కార్యకర్తలు, గ్రూప్-1 అభ్యర్థులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా కవిత మాట్లాడుతూ.. గ్రూప్-1 అభ్యర్థులకు ధైర్యం ఇవ్వాలని మేము గన్ పార్క్ ధర్నా కార్యక్రమం నిర్వహించాం. గ్రూప్-1 పరీక్ష రద్దు చేయాలని తెలంగాణ జాగృతి ముట్టడి చేసినా ప్రభుత్వంలో చలనం లేదు. కాంగ్రెస్ పార్టీ నాయకుల కుటుంబాలకు బోనస్ ఉద్యోగాలు ఇచ్చుకోండి కానీ.. బోగస్ ఉద్యోగాలు ఇవ్వొద్దురాహుల్ గాంధీ ఢిల్లీ నుంచి హైదరాబాద్ వచ్చి నిరుద్యోగుల కాళ్లు పట్టుకొని ఓట్లు అడిగి, వారినే మోసం చేశారు. జాబ్ క్యాలెండర్ ఇంతవరకు రిలీజ్ చేయలేదు.

## జగన్ హయాంలో కల్తీ మద్యంతో ప్రాణాలు తీశారు

ఎంతోమంది అమాయకులు ప్రాణాలు కోల్పోయారని రాష్ట్ర హోంమంత్రి వంగలపూడి అనిత ఆరోపణలు చేశారు. ప్రజల ఆరోగ్యం గురించి మాట్లాడే నైతిక అర్హత మాజీ ముఖ్యమంత్రి జగన్‌కు లేదని ఆమె తీవ్రస్థాయిలో విరుచుకుపడ్డారు. జంగారెడ్డిగూడెంలో కల్తీ మద్యం వల్ల జరిగిన మరణాలను ఈ సందర్భంగా ఆమె గుర్తుచేశారు.మన్యం జిల్లాకు చెందిన గిరిజన సంక్షేమ హాస్టల్ విద్యార్థులు అస్వస్థతకు గురై విశాఖపట్నంలోని కేజీహెచ్‌లో చికిత్స పొందుతున్నారు. సోమవారం హోంమంత్రి అనిత వారిని పరామర్శించి, ఆరోగ్య పరిస్థితిని వైద్యులను అడిగి తెలుసుకున్నారు. అనంతరం ఆమె మీడియాతో మాట్లాడుతూ ఈ వ్యాఖ్యలు చేశారు.విద్యార్థుల అస్వస్థత ఘటనపై ప్రభుత్వం వెంటనే స్పందించిందని, వైద్య నిపుణులతో ఒక కమిటీని ఏర్పాటు చేసి సమగ్ర విచారణకు ఆదేశించామని అనిత తెలిపారు. పాఠశాలల్లో ఇలాంటి సంఘటనలు పునరావృతం కాకుండా అన్ని జాగ్రత్తలు తీసుకుంటున్నామని స్పష్టం చేశారు. నిన్న మంత్రి సంధ్యారాణి కూడా విద్యార్థులను పరామర్శించారని ఆమె పేర్కొన్నారు.గత జగన్ ప్రభుత్వంలో ఇద్దరు గిరిజనులకు డిప్యూటీ సీఎం పదవులు ఇచ్చినా, వారు ఒక్కసారి కూడా ఆశ్రమ పాఠశాలల వైపు కన్నెత్తి చూడలేదని అనిత విమర్శించారు. కానీ ప్రస్తుత ఎన్డీయే ప్రభుత్వంలో మంత్రులు నిరంతరం క్షేత్రస్థాయిలో పర్యటిస్తూ సమస్యలను పరిష్కరిస్తున్నారని అన్నారు. కూటమి ప్రభుత్వంలో గిరిజన విద్యార్థులకు మెరుగైన వైద్య సేవలు అందిస్తున్నామని, అధికారులు ఎప్పటికప్పుడు అప్రమత్తంగా ఉంటూ పరిస్థితిని సమీక్షిస్తున్నారని ఆమె వివరించారు. రాష్ట్రంలో మహిళల భద్రతకు తమ ప్రభుత్వం అధిక ప్రాధాన్యం ఇస్తుందని హోంమంత్రి అనిత హామీ ఇచ్చారు. తొక్కిసలాట బాధిత కుటుంబాలను పరామర్శించారు. కాగా ఇప్పుడు ఆ కుటుంబాలను కలుసుకునేందుకు అనుమతి ఇవ్వాలని కోరుతున్నారు.డీజీపీకి పంపిన మెయిల్‌లో విజయ్ తొక్కిసలాటలో మరణించినవారి కుటుంబాలను కలుసుకోవాలని, వారికి స్వయంగా సంతాపం తెలపాలని అనుకుంటున్నట్టు విజయ్ పేర్కొన్నారు.దీంతో పోలీసులు ఆయనకు పర్మిషన్ ఇస్తారా లేదా అన్నది ఆసక్తికరంగా మారింది. ఈ ఘటనకు విజయ్ ఆలస్యంగా రావడమే కారణం అని ఇప్పటికే పోలీసులు ఆరోపించారు. ప్రస్తుతం దీనిపై విచారణ కొనసాగుతోంది. ఈ క్రమంలో పర్మిషన్ ఇవ్వకపోవచ్చు అనే అనుమానాలు వ్యక్తం అవుతున్నాయి. ఇదిలా ఉంటే విజయ్ నిర్వహించిన కరూర్ సభలో 41 మంది మరణించగా, 61 మంది గాయపడ్డారు. ఘటనకు ప్రభుత్వమే కారణం అని విజయ్ ఆరోపిస్తుండగా, విజయ్ ఆలస్యంగా రావడమే కారణం అని స్టాలిన్ ప్రభుత్వం మండిపడుతోంది.తమిళనాడులో కరూర్ తొక్కిసలాట ఘటన తీవ్ర విషాదాన్ని మిగిల్చింది.

# ఎమ్మెల్యే బొజ్జల ఆధ్వర్యంలో జీఎస్టీ పై అవగాహన ర్యాలీ

శ్రీకాళహస్తి, గాయత్రి వార్తలు:
రిపోర్టర్: రంజిత్ చిత్తూరి

జీఎస్టీ పన్నులు తగ్గింపు పై శ్రీకాళహస్తి శాసనసభ్యులు బొజ్జల సుధీర్ రెడ్డి ఆధ్వర్యంలో అవగాహన ర్యాలీ నిర్వహించారు, ఈ ర్యాలీలో బిజెపి రాష్ట్ర ఉపాధ్యక్షులు కోలా ఆనంద్, జనసేన నాయకులు కొట్టేసాయి, కూటమి నాయకులు పాల్గొన్నారు, ఈ ర్యాలీ పట్టణంలోని సూపర్ బజార్ కూడలి నుండి ప్రారంభమై నాలుగు మాడవీధులలో ఉన్న వ్యాపారస్తులకు జీఎస్టీ సవరణ యొక్క ప్రయోజనాలను వివరించారు,ఈ సందర్భంగా ఎమ్మెల్యే బొజ్జల సుధీర్ రెడ్డి మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం జీఎస్టీ ని తగ్గించడం వల్ల రైతుల జీవన ప్రమాణాలు, మెరుగుపడతాయని అన్నారు,విద్యార్థులకు పలు ప్రయోజనాలు చేకూరుతాయని. మధ్యతరగతి కుటుంబీకులకు ఈ జీఎస్టీ తగ్గింపు పెద్ద ఊరటనిస్తుందని అన్నారు. మధ్యతరగతి కుటుంబీకులు తక్కువ ధరకు కావాల్సిన వస్తువులను కొనుగోలు చేసే అవకాశం లభిస్తుందన్నారు, కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు నిత్యవసర సరుకులు, కిరాణా, వ్యవసాయ పరికరాలు వంటి వస్తువులపై జీఎస్టీని భారీగా తగ్గించి, ప్రజలకు అందుబాటు ధరలను కల్పించాయని తెలిపారు. ఈ చర్యల ద్వారా రైతులకు, సామాన్యులకు మేలు జరుగుతుందని ఆయన పేర్కొన్నారు. జీఎస్టీ తగ్గింపుతో ట్రాక్టర్లు, వ్యవసాయ పనిముట్లు అందుబాటు ధరకు దిగివచ్చాయని. దీనిపట్ల రైతులు



సంతోషం వ్యక్తం చేస్తున్నట్లు తెలిపారు. విద్యాసామగ్రిలపై పూర్తి జీఎస్టీ ఎత్తివేయడం విద్యార్థుల భవిష్యత్తుకి ఎంతగానో ఉపయోగపడుతుందని, పేద పిల్లలకు అతి తక్కువ ధరలకే వారికి కావాల్సిన విద్యాసామగ్రి లభిస్తుందన్నారు. జీఎస్టి సవరణనను తీసుకొని వచ్చిన కేంద్ర ఆర్థిక శాఖ మంత్రి నిర్మల సీతారామన్,ప్రధానమంత్రి నరేంద్ర మోడీకి ఆయన ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో కూటమి నాయకులు పాల్గొన్నారు.

# అక్టోబరు 20న శ్రీవారి ఆలయంలో దీపావళి ఆస్థానం

తిరుమల, గాయత్రి వార్తలు :
రిపోర్టర్ : రంజిత్ చిత్తూరి

తిరుమల శ్రీవారి ఆలయంలో దీపావళి పండుగ సందర్భంగా అక్టోబరు 20 తేదీన దీపావళి ఆస్థానాన్ని టీటీడీ శాస్త్రోక్తంగా నిర్వహించనుంది.

దీపావళి నాడు ఉదయం 7 నుండి ఉదయం 9 గంటల వరకు బంగారు వాకిలి ముందు గల ఘంటా మండపంలో దీపావళి ఆస్థానం జరుగుతుంది. ఆస్థానంలో భాగంగా శ్రీమలయప్పస్వామి దేవేరులతో కలిసి ఘంటా మండపంలో ఏర్పాటుచేసిన సర్వభూపాల వాహనంలో



గరుడాళ్వార్‌కు అభిముఖంగా వేంచేపు చేస్తారు. సేనాధిపతి అయిన శ్రీ విష్వక్సేనులవారిని కూడా స్వామివారి ఎడమ పక్కన మరొక పీఠంపై దక్షిణ అభిముఖంగా వేంచేపు చేస్తారు. ఆ తరువాత స్వామివారికి ప్రత్యేక పూజ, హారతి, ప్రసాద నివేదనలను అర్చకులు ఆగమోక్తంగా నిర్వహిస్తారు. దీంతో దీపావళి ఆస్థానం పూర్తవుతుంది.

కాగా సాయంత్రం 5 గంటలకు శ్రీదేవి, భూదేవి సమేత శ్రీ మలయప్పస్వామివారు సహస్ర దీపాలంకరణ సేవలో పాల్గొని, ఆలయ నాలుగు మాడ వీధులలో విహరించి భక్తులను కటాక్షించనున్నారు.

**ఆర్జిత సేవలు రద్దు**

దీపావళి ఆస్థానం కారణంగా అక్టోబరు 20న కల్యాణోత్సవం, ఊంజల్ సేవ, ఆర్జిత బ్రహ్మోత్సవం సేవలను టీటీడీ రద్దు చేసింది. తోమాల, అర్చన సేవలను ఏకాంతంగా నిర్వహిస్తారు.

# మహాత్మా గాంధీ ఉపాధి హామీ పథకం ద్వారా లబ్ధి పొందిన చల్లపాలెం గ్రామస్తులు

శ్రీకాళహస్తి, గాయత్రి వార్తలు:
రిపోర్టర్: రంజిత్ చిత్తూరి

మహాత్మాగాంధీ జాతీయ ఉపాధిహామీ పథకం ద్వారా గ్రామస్తులకు వంద రోజులు పని దినాలు శ్రీకాళహస్తి ఎంపీడీవో పెంచలశ్యామ్ కల్పిస్తున్నారు, పనులు లభించడంతో గ్రామస్తులు పనులకు వెళుతూ ఉపాధి పొందుతున్నారు,ఈ సందర్భంగా శ్రీకాళహస్తి మండలంలోని చల్లపాలెం గ్రామస్థురాలు రమాదేవి మాట్లాడుతూ ఎంపీడీవో పెంచలశ్యామ్ జాతీయ ఉపాధి హామీ పథకం కింద వందరోజుల పనిదినాలు కల్పిస్తున్నరని,ప్రతివారం రావాల్సిన డబ్బులను ఖాతాలో జమ అవుతుండడంతో కుటుంబాన్ని ఆర్థికంగా పోషించుకుంటూ జీవనాధారం సాగిస్తున్నామని తెలియజేశారు , గ్రామీణ ప్రాంత ప్రజల అభివృద్ధికై ప్రధానమంత్రి నరేంద్ర మోడీ తీసుకొని వచ్చిన జాతి ఉపాధి హామీ పథకం గ్రామీణులకు ఎంతగానో ఉపయోగపడుతుందని అన్నారు, శ్రీకాళహస్తి ఎంపీడీవో పెంచలయ్య మాట్లాడుతూ శ్రీకాళహస్తి మండలంలో మహాత్మా గాంధీ జాతి ఉపాధి పథకం ద్వారా కరువు పనులు గ్రామీణ ప్రాంతం ప్రజలకు ప్రతి ఒక్కరికి అందేలా సిబ్బందితో కార్యాచరణ చేపడుతున్నామన్నారు. మండలంలో ఆరు కోట్ల రూపాయల నిధులతో



శ్రీకాళహస్తి మండలంలో మహాత్మా గాంధీ జాతి ఉపాధి హామీ పనులు చేపడుతున్నామని తెలియజేశారు. మహాత్మా గాంధీ జాతీయ ఉపాధి హామీ పథకంలో నూతన సవరణలు తీసుకుని వచ్చి ప్రతి ఒక్కరికి ఈకేవైసీ నిర్వహిస్తున్నామని తద్వారా వారికి రావాల్సిన పని దినాల డబ్బులు వారి ఖాతాలో జమ అవుతాయని తెలియజేశారు.

# నకిలీ మద్యానికి బాటలు..వేసిందే వైసీపీ ప్రభుత్వం

**– గిరిజన సలహా మండలి డైరెక్టర్ సుబ్బయ్య**

శ్రీకాళహస్తి, అక్టోబర్ 8, గాయత్రి వార్తలు:

ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర గిరిజన సలహా మండలి డైరెక్టర్ యం. సుబ్బయ్య మాట్లాడుతూ, గతంలో వైసీపీ ప్రభుత్వం అధికారంలో ఉన్న సమయంలో రాష్ట్రవ్యాప్తంగా నకిలీ మద్యం వ్యాప్తి చెందిందని తీవ్రంగా విమర్శించారు. 2019 నుండి 2024 వరకు వైసీపీ ప్రభుత్వ పాలనలో ఆ రాష్ట్రంలో దాదాపు 40 వేల మద్యం బెల్ట్ షాపులకు అనుమతులు ఇచ్చి, విచ్చలవిడిగా కల్తీ మద్యం అమ్మారని ఆయన పేర్కొన్నారు. ఆ కల్తీ మద్యం తాగి అమాయక ప్రజలు ప్రాణాలు కోల్పోయారని, ఎన్నో కుటుంబాలు అనాథలుగా మారాయని సుబ్బయ్య ఆవేదన వ్యక్తం చేశారు. అలాగే ఆయన మాట్లాడుతూ



"తెలుగుదేశం పార్టీ ఎల్లప్పుడూ వినయ విధేయతతో క్రమశిక్షణ పాటించే పార్టీ. తప్పు చేసిన వారిపై వెంటనే చర్యలు తీసుకుంటుంది. మొన్నటి తంబళ్లపల్లి నియోజకవర్గంలో నకిలీ మద్యం గురించి చేసిన వ్యాఖ్యలు ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు దృష్టికి రావడంతో, అక్కడి టీడీపీ ఇన్‌చార్జి జైచంద్ర రెడ్డి ని వెంటనే సస్పెండ్ చేశారని, ఇది తెలుగుదేశం పార్టీ యొక్క ప్రత్యేకత" అని వివరించారు.

# వైద్య పరికరాలు అందజేత

శ్రీకాళహస్తి, గాయత్రి వార్తలు : రిపోర్టర్ : రంజిత్ చిత్తూరి

శ్రీకాళహస్తి ప్రభుత్వ ఏరియా ఆసుపత్రికి హైదరాబాదు మాక్స్ ఇన్ఫ్రా ప్రైవేట్ లిమిటెడ్ అధినేత బివివిఎస్ఎన్ రాజు 10 లక్షలు విలువచేసే అధునాతన వైద్య పరికరాలను బుధవారం అందజేశారు. ఎమ్మెల్యే బొజ్జల సుధీర్ రెడ్డి చేతుల మీదుగా శ్రీకాళహస్తి ఏరియా ఆసుపత్రికి అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే బొజ్జల సుధీర్ రెడ్డి మాట్లాడుతూ శ్రీకాళహస్తి ఏరియా ఆసుపత్రి అభివృద్ధికి దాతలు ముందుకు వచ్చి ఆసుపత్రికి కావలసిన వస్తువులను అందజేయడం అభినందనీయమని అన్నారు,10 లక్షల రూపాయలు విలువచేసే వైద్య సామాగ్రిని అందజేసిన హైదరాబాద్ పారిశ్రామికవేత్త రాజుకి ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో టిడిపి పట్టణ అధ్యక్షుడు విజయ్ కుమార్ నాయుడు, మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ రంగినేని చెంచయ్య నాయుడు,గోపి, నారాయణ,సాజిద్ భాష, మాజీ కౌన్సిలర్ బషీర్, చందు ఆసుపత్రి కమిటీ సభ్యులు వినయ్ కుమార్, రమేష్ బాబు, కుమార్ డాక్టర్లు,నర్సులు పాల్గొన్నారు.



# నందిగామ మున్సిపాలిటీకి ఉత్తమ స్వచ్ఛ నందిగామ అవార్డు




నందిగామ పట్టణానికి గర్వకారణంగా రాష్ట్ర స్థాయి స్వచ్ఛ ఆంధ్ర అవార్డ్లో నందిగామ మున్సిపాలిటీకి ఉత్తమ స్వచ్ఛ మున్సిపాలిటీ అవార్డు లభించింది ఈ సందర్భంగా నందిగామ మున్సిపల్ కమిషనర్ బుధవారం నాడు మున్సిపల్ చైర్పర్సన్ మండవ కృష్ణకుమారి కలిసి ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ విప్ ఎమ్మెల్యే తంగిరాల సౌమ్య వారి కార్యాలయంలో మర్యాదపూర్వకంగా కలిసి అవార్డును అందజేశారు ప్రభుత్వ విప్ ఎమ్మెల్యే తంగిరాల సౌమ్య మాట్లాడుతూ నందిగామ మున్సిపాలిటీ రాష్ట్రంలో ఉత్తమ మున్సిపాలిటీగా గుర్తింపు పొందడం మన అందరి గర్వకారణం ప్రజల సహకారం మున్సిపల్ సిబ్బందికి కష్టంతోపాటు పట్టణ అభివృద్ధి పట్ల ఉన్న కట్టుబాటు వల్లే ఈ అవార్డు సాధ్యమైంది నందిగామను మరింత పరిశుభ్రమైన పచ్చదనంతో కూడిన మోడల్ పట్టణంగా తీర్చిదిద్దేందుకు మనం కలసికట్టుగా ముందుకు సాగాలి అని తెలిపారు ఈ సందర్భంగా మున్సిపల్ కమిషనర్ ఎమ్మెల్యే ఈ విజయాన్ని సాధించడంలో అందించిన మార్గదర్శకతకు ధన్యవాదాలు తెలిపారు మున్సిపల్ సిబ్బంది ప్రజాప్రతినిధులు స్థానికులు అందరూ ఆనందం వ్యక్తం చేశారు

# బి ఆర్ ఎస్ పార్టీ ఆధ్వర్యంలో కాంగ్రెస్ బాకీ కార్డుల పంపిణీ

**– అధ్యక్షుడు పూజ నరేందర్**





ఈరోజు ఆర్మూర్ పట్టణ కేంద్రంలో భారత రాష్ట్ర సమితి పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ఆదేశాల మేరకు జిల్లా పార్టీ అధ్యక్షులు మరియు ఆర్మూర్ శాసన సభ్యులు జీవన్ రెడ్డి సూచన మేరకు ఆర్మూర్ పట్టణ భారత రాష్ట్ర సమితి పార్టీ అధ్యక్షులు పూజ నరేందర్ ఆధ్వర్యంలో కాంగ్రెస్ బాకీ కార్డులను పంపిణీ చేయడం జరిగింది. కాంగ్రెస్ పార్టీ అమలుకాని 420 హామీలను ఇచ్చి రెండు సంవత్సరాలు పూర్తవుతున్న ఇప్పటికీ హామీలను నెరవేర్చకుండా బాకీ పడ్డ మొత్తాన్ని ఒకే దఫాలో చెల్లించాలని అర్హులందరికీ 24 నెలల బాకీలను చెల్లించాలని లేకపోతే ప్రజలు వచ్చే ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీకి గుణపాఠం చెబుతారని కాంగ్రెస్ దగా కోరు పాలన విధానంతో రాష్ట్రం అధోగతి పాలవుతుందని ఇప్పటికైనా ప్రజలకు ఎన్నికల్లో ఇచ్చిన హామీల మేరకు న్యాయం చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్వసమాజ్ అధ్యక్షులు సుంకరి రవి,మాజీ పి ఏ సి ఎస్ ఛైర్మెన్ ఇగ గంగాధర్,ఆర్మూర్ పి ఏ సి ఎస్ వైస్ చైర్మన్ నర్మే నవీన్,యువజన అధ్యక్షులు గుంజల పృధ్వి రాజ్, అగ్గు క్రాంతి ఎస్ సి సెల్ టౌన్ అధ్యక్షులు జన్నాపల్లి రంజిత్ సీనియర్ నాయకులు మీరా శ్రవణ్, ఇందూర్ విజయ్,మైనార్టీ నాయకులు అర్షద్, లతీఫ్, రహ్మద్ భాయ్, శైఫ్, మరియు చరణ్, ప్రితం, శైఫ్ తదితరులు పాల్గొన్నారు.

# దిండి రాఘవయ్యని సన్మానించిన చిట్టివేలు జయగోపాల్

శ్రీకాళహస్తి, గాయత్రి వార్తలు
(రిపోర్టర్ మునిరత్నం)

శ్రీకాళహస్తీశ్వర స్వామివారి దేవస్థాన ధర్మకర్తల మండలి సభ్యులుగా క్రొత్తగా ఎన్నికైన జనసేన పార్టీకి చెందిన దిండి రాఘవయ్యను, శ్రీకాళహస్తి మాజీ మున్సిపల్ వైస్‌చైర్మన్ మరియు మాజీ ట్రస్ట్ బోర్డు సభ్యులు చిట్టివేలు జయగోపాల్ స్వగృహంలో ఘనంగా సన్మానించి సత్కరించారు. ఈ సందర్భంగా చిట్టివేలు జయగోపాల్ మాట్లాడుతూ, ఆలయ అభివృద్ధి కోసం క్రొత్తగా ఎన్నికైన ధర్మకర్తల మండలి సభ్యులు సమిష్టిగా కృషి చేయాలని ఆకాంక్షించారు. కార్యక్రమంలో స్థానిక ప్రముఖులు పాల్గొన్నారు.



# ‘కింగ్ 100’ షురూ

అగ్ర కథానాయకుడు నాగార్జున కెరీర్‌లో మైలురాయిలాంటి వందో చిత్రం షురూ అయ్యింది. సోమవారం పూజా కార్యక్రమాలతో చిత్రాన్ని లాంచనంగా ప్రారంభించారు. ‘కింగ్ 100’ అనే వర్కింగ్ టైటిల్‌తో పట్టాలెక్కిన ఈ చిత్రాన్ని తమిళ దర్శకుడు రా.కార్తీక్ తెరకెక్కిస్తున్నారు. అన్నపూర్ణ స్టూడియోస్ సంస్థ నిర్మిస్తోంది. యాక్షన్ ప్రధానంగా సాగే ఈ చిత్రంలో నాగార్జున కనిపించే విధానం కొత్తగా ఉంటుందని సమాచారం. మిగిలిన నటీనటులు, సాంకేతిక బృందం వివరాల్ని త్వరలోనే చిత్రబృందం అధికారికంగా ప్రకటించే అవకాశాలు ఉన్నాయి.






# యశ్.. సైన్స్ ఫిక్షన్?

కథానాయకుడు యశ్ చేతిలో ప్రస్తుతం రెండు సినిమాలున్నాయి. వాటిలో ‘రామాయణ’ తొలి భాగం చిత్రీకరణ ఇప్పటికే పూర్తి కాగా.. ‘టాక్సిక్’ ముగింపు దశ చిత్రీకరణలో ఉంది. అయితే వీటి తర్వాత ఆయన చేయనున్న సినిమా ఏదన్నది ఇంకా తేలలేదు. ప్రముఖ తమిళ దర్శకుడు ‘సర్దార్’ ఫేమ్ పీఎస్ మిత్రన్ ఓ కథ వినిపించినట్లు గతంలో వార్తలు వినిపించినా.. ఆ తర్వాత దాని విషయంలో ఏ పురోగతి కనిపించలేదు. అయితే ప్రస్తుతం ఈ సినిమా విషయమై మళ్లీ చర్చలు మొదలైనట్లు తెలుస్తోంది. మిత్రన్ సిద్ధం చేసిన సైన్స్ ఫిక్షన్ కథపై యశ్ సానుకూలంగా స్పందించారని సమాచారం. అన్నీ అనుకున్నట్లు జరిగితే వచ్చే ఏడాది ప్రథమార్ధంలోనే ఈ ప్రాజెక్ట్ కార్యరూపంలోకి వచ్చే అవకాశముంది. మిత్రన్ ప్రస్తుతం కార్తితో ‘సర్దార్ 2’ను తెరకెక్కిస్తున్నారు. నిర్మాణానంతర పనుల్లో ఉన్న ఈ సీక్వెల్ వచ్చే ఏడాది ఆరంభంలో తెరపైకి వచ్చే అవకాశముంది.

# దీపికకు పరోక్షంగా సపోర్ట్ చేసిన త్రిప్తి డిమ్రీ

వరుస ప్రాజెక్ట్‌ల నుంచి దీపికా పదుకొణెను తొలగించడం ఇండస్ట్రీలో తీవ్ర చర్చకు దారితీసిన విషయం తెలిసిందే. అప్పటినుంచి ఆమెపై కొంత వ్యతిరేకత వ్యక్తమవుతోంది. ఇక ప్రభాస్-సందీప్ వంగా కాంబోలో రానున్న ‘స్పిరిట్’లో మొదట దీపికను అనుకొని అనంతరం ఆమె స్థానంలోకి త్రిప్తి డిమ్రీని ఎంపిక చేశారు. దీంతో వీరిద్దరి మధ్య గ్యాప్ వచ్చిందని వార్తలు వచ్చాయి. తాజాగా వీటికి త్రిప్తి చెక్ పెట్టారు.సోషల్ మీడియాలో ఒక యూజర్ దీపిక అంకితభావాన్ని తెలుపుతూ ఓ పోస్ట్ పెట్టారు. ‘రామ్ లీల’లో ఆమె ఓ పాట కోసం ఎంతో కష్టపడ్డారని 30 కేజీల బరువు ఉన్న లెహెంగా ధరించి డ్యాన్స్ చేశారని ఆ యూజర్ రాసుకొచ్చారు. తన కాలికి రక్తం వస్తున్నప్పటికీ ఆమె ఆపకుండా నృత్యం చేశారని తెలిపారు. ఈ పోస్ట్‌ను త్రిప్తి లైక్ చేశారు. దీంతో దీపికకు త్రిప్తి మద్దతు ఇవ్వడం ఎంతో ఆనందంగా ఉందంటూ అభిమానులు పోస్ట్‌లు పెడుతున్నారు.





కమల్-రజనీకాంత్ మల్టీస్టారర్.. నేను దర్శకత్వం వహించడం లేదు: స్పష్టతనిచ్చిన దర్శకుడు ప్రభాస్ కథానాయకుడిగా సందీప్‌రెడ్డి వంగా దర్శకత్వంలో రూపొందుతున్న యాక్షన్ థ్రిల్లర్ ‘స్పిరిట్’. ఇప్పటికే స్క్రిప్ట్ పనులు పూర్తి కాగా, ఈ సినిమాకు సంబంధించి ప్రీ-ప్రొడక్షన్ పనులు శరవేగంగా జరుగుతున్నాయి. మొదట ఇందులో దీపికను తీసుకున్నట్లు వార్తలు వచ్చాయి. తర్వాత ఆమె స్థానంలో త్రిప్తి ఈ ప్రాజెక్ట్‌లో భాగమయ్యారు.



# బద్రీనాథ్‌లో రజనీకాంత్

చిత్రీకరణలతో ఎప్పుడూ తీరిక లేకుండా గడిపే అగ్రహీరో రజనీకాంత్.. అప్పుడప్పుడూ సినిమాల షూటింగ్‌లకు బ్రేక్ ఇచ్చి ఆధ్యాత్మిక యాత్రకి వెళుతుంటారనే సంగతి తెలిసిందే. ఇప్పుడాయన మరోసారి హిమాలయాల పర్యటనకి వెళ్లారు. ఇందులో భాగంగానే మొదటగా ఆయన రిషికేశ్‌లోని స్వామి దయానంద ఆశ్రమానికి వెళ్లి.. తన గురు సుధానంద సరస్వతి ఆరోగ్యం గురించి ఆరా తీశారు. అనంతరం బద్రీనాథ్ ఆలయాన్ని సందర్శించారు. ప్రస్తుతం వీటికి సంబంధించిన ఫొటోలు సామాజిక మాధ్యమాల్లో సందడి చేస్తున్నాయి.

# యాక్షన్ అవతారం




ప్రముఖ నటుడు అర్జున్ సర్జా దర్శకత్వంలో తెరకెక్కుతున్న చిత్రం ‘సీతా పయనం’. ఐశ్వర్య అర్జున్, నిరంజన్ ప్రధాన పాత్రలు పోషిస్తున్నారు. శ్రీరామ్ ఫిల్మ్స్ ఇంటర్నేషనల్ సంస్థ నిర్మిస్తోంది. సత్యరాజ్, ప్రకాశ్‌రాజ్, కోవై సరళ, అర్జున్, ధృవ సర్జా ఇతర కీలక పాత్రల్ని పోషిస్తున్నారు. ధృవ సర్జా పుట్టినరోజు సందర్భంగా సినిమాలోని ఆయన లుక్‌ని సోమవారం విడుదల చేశారు. “శక్తిమంతమైన కథ, పాత్రలతో రూపొందుతున్న చిత్రమిది. ధృవ సర్జా యాక్షన్ అవతారం అందరినీ ఆకట్టుకుంటుంది. ఆయన, అర్జున్ పాత్రలు సినిమాకి కీలకం. ఇప్పటికే విడుదలైన టీజర్, పాటలకి మంచి స్పందన లభించింది. త్వరలోనే చిత్రాన్ని ప్రేక్షకుల ముందుకు తీసుకొస్తామ”ని సినీ వర్గాలు తెలిపాయి. ఈ చిత్రానికి ఛాయాగ్రహణం: జి.బాలమురుగన్, కూర్పు: అయూబ్‌ఖాన్, సంభాషణలు: సాయిమాధవ్ బుర్రా, సంగీతం: అనూప్ రూబెన్స్.



# రూ.60 కోట్ల చీటింగ్ కేసు.. శిల్పాశెట్టిని ప్రశ్నించిన పోలీసులు

ఓ వ్యాపారవేత్తను రూ.60 కోట్ల మేర మోసం చేసిన కేసులో నటి శిల్పాశెట్టి దంపతులు ఆరోపణలు ఎదుర్కొంటున్న విషయం తెలిసిందే. ఈ కేసులో తాజాగా శిల్పాశెట్టిని ముంబయి పోలీసులు విచారించారు. 4 గంటల పాటు విచారించిన పోలీసులు ఆమె బ్యాంక్ స్టేట్‌మెంట్ వివరాలు, ఇతర ఖర్చుల గురించి ఆరాతీసినట్లు తెలుస్తోంది. కొన్ని కీలకమైన పత్రాలు స్వాధీనం చేసుకున్నట్లు కథనాలు వస్తున్నాయి.ఈ కేసు విషయంలో శిల్పాశెట్టి భర్త రాజ్‌కుంద్రాను కూడా ఇటీవల పోలీసులు విచారించారు. కొన్ని కంపెనీల్లో రూ.60కోట్లు పెట్టుబడులుగా పెట్టినట్లు ఆ సమయంలో ఆయన వెల్లడించారు. దీంతో ఈ నిధుల్ని నిజంగానే సంబంధిత కంపెనీలకు మళ్లించారా లేదా ఇతర వ్యక్తిగత ఖర్చులకు ఉపయోగించారా అనే దానిపైనా పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు. ఇందులోభాగంగా శిల్పాను విచారించినట్లు తెలుస్తోంది. ఇక శిల్పా దంపతులు ఇటీవల థాయ్‌లాండ్ పర్యటనకు వెళ్లడానికి అనుమతి కోరుతూ బాంబే హైకోర్టులో పిటిషన్ వేయగా కోర్టు దాన్ని తిరస్కరించింది. ఈ కేసు విషయంలో స్పష్టత వచ్చేవరకూ విదేశాలకు వెళ్లడానికి వీల్లేదని పేర్కొంది.



# 11 రోజులు.. రూ.308 కోట్లు.. ‘ఓజీ’ రికార్డు

పవన్ కల్యాణ్ అభిమానులు ఊహించినట్టే ‘ఓజీ’ కలెక్షన్లలో రికార్డు సృష్టించింది. ఈ ఏడాదిలో ఇప్పటివరకూ అత్యధిక వసూళ్లు (గ్రాస్) సాధించిన తెలుగు సినిమాగా నిలిచింది. సెప్టెంబరు 25న విడుదలైన ఈ సినిమా ప్రపంచవ్యాప్తంగా 11 రోజుల్లో రూ.308 కోట్లకుపైగా కలెక్షన్లు రాబట్టింది. ‘రూల్స్ లేవు. చట్టాలు లేవు. గంభీర ‘లా’ మాత్రమే ఉంది. ఇతడే ఒరిజినల్ గ్యాంగ్‌స్టర్’ అంటూ చిత్ర నిర్మాణ సంస్థ డీవీవీ ఎంటర్‌టైన్‌మెంట్స్ ఎక్స్‌లో సినిమా వసూళ్ల వివరాలు ప్రకటించింది.విడుదల రోజే ‘ఓజీ’ రూ.154 కోట్లకుపైగా వసూళ్లు సాధించిన సంగతి తెలిసిందే. తొలిరోజు ఈ స్థాయి కలెక్షన్లు పవన్ కల్యాణ్ కెరీర్‌లోనే రికార్డు. దాదాపు రూ.300 కోట్ల కలెక్షన్లతో వెంకటేశ్ – అనిల్ రావిపూడి ‘సంక్రాంతికి వస్తున్నాం’ ఇప్పటివరకు ఈ ఏడాదిలో టాప్‌లో ఉన్న సంగతి తెలిసిందే. ఈ ఫుల్‌రన్ కలెక్షన్లను ‘ఓజీ’ 11 రోజుల్లోనే అధిగమించింది. వీరాభిమాని దర్శకుడై సినిమా చేస్తే ఎలా ఉంటుందో సుజీత్ ‘ఓజీ’తో చూపించారు. ఓజస్ గంభీరగా పవన్‌ను తెరపై స్టైలిష్‌గా ఆవిష్కరించారు. ఈ సినిమా, దాని విజయం కేవలం ట్రైలర్ లాంటివన్న సుజీత్.. భవిష్యత్తులో దానికి రెట్టింపు సందడి ఉంటుందని ప్రీక్వెల్, సీక్వెల్‌ని ఖరారు చేశారు. ప్రీక్వెల్‌లో అకీరా నందన్ (పవన్ తనయుడు) ఉంటాడా? అన్న ప్రశ్నకు బదులిస్తూ.. ఇప్పుడే చెబితే థ్రిల్ ఉండదన్నారు.